www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 5 ఏప్రిల్ 2024

జిల్లా ఎస్‌పిగా ఆరిఫ్ హఫీజ్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా ఎస్‌పిగా కె.ఆరిఫ్ హఫీజ్‌ను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాత్రికి ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించాలని ఎన్నికల సంఘం విడుదల చేసిన ఉత్తర్వులో పేర్కొంది. సూచించింది. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత శాంతి భద్రతల పర్యవేక్షణ, తదితర అంశాల్లో వైఫల్యం చెందారంటూ రెండు రోజుల కిందట కేంద్ర ఎన్నికల కమిషన్ ముగ్గురు ఐఎ ఎస్‌లు, లు,ఆరుగురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసింది. అలా బదిలీ అయినవారిలో జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి ఉన్నారు. ఆయన స్థానంలో గుంటూరు జిల్లా ఎస్‌పిగా పనిచేసిన కె.ఆరిఫ్ హఫీజ్‌ను జిల్లా ఎస్‌పిగా నియమిస్తూ ఇసి ఉత్తర్వులు జారీ చేసింది.

సిఎం సారూ..హామీలు మరిచారా..!

○పరిశ్రమల ఊసేలేదు ..
○కృష్ణపట్నం పోర్టు భవిష్యత్తు ప్రశ్నార్థకం
○కోవూరు సుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి అంతేనా
○జిల్లాలో నేడు, రేపు సిఎం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు, రేపు జిల్లాలో ఉండనున్నారు. బస్సు యాత్ర గురువారం రాత్రి నెల్లూరు నగరానికి చేరుకుంది. చింతారెడ్డిపాళెం వద్ద ఏర్పాటు చేసి శిబిరంలో బస చేయనున్నారు. నేడు పలు సమావేశా లతోపాటు, ముఖ్యనేతలను పిలిచి మాట్లాడనున్నారు. శనివారం ఉదయం బయల్దేరి కావలిలో జరిగే సిద్ధం సభలో పాల్గొంటారు. 2019 ఎన్నికల సమయంలో జగన్‌మోహన్ రెడ్డి జిల్లా ప్రజలకు పలు హామీలిచ్చారు. ఐదేళ్లు గడిచినా అమల్లోకి రాలేదు. మళ్లీ ఎన్నికల నేపథ్యంలో వస్తున్న ఆయన ప్రజలకు ఏం హామీలిచ్చారు. గతంలో ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటనే జిల్లా ప్రజలకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

శిథిలావస్థలో ఉన్న కోవూరు సుగర్ ఫ్యాక్టరీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో నేడు, రేపు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. 2019 ఎన్నికల సమయంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలపై స్పందించారు. అందులో ప్రధానమైంది కోవూరు సుగర్ ఫ్యాక్టరీ. 2004 ముందే ఈ పరిశ్రమ దెబ్బతిన్నది. అప్పట్లో ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి, కె.రోశయ్య దీనిని పున:నిర్మిస్తామని చెప్పారు. అది అమలుకు నోచుకోలేదు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు దీనికి పూర్వవైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అప్పటి నుంచి కొంత బకాయిలు చెల్లించారు తప్ప, ఫ్యాక్టరీ అభివృద్ధికి ఎలాంటి నిధులు ఇవ్వలేదు. ఈ ఫ్యాక్టరీ అభివృద్ధి చెందితే జిల్లాలోని చెరకు రైతులు, కార్మికులు ఇబ్బందులు తీరుతాయి. కిసాన్‌సెజ్ పేరుతో 2500 ఎకరాలు తీసుకున్నప్పటికీ ఒక్క పరిశ్రమ రాలేదు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని రైతుల నుంచి భూములు తీసుకొని బీడుగా మార్చారు. సిఎంగా ఉన్నప్పటికీ కిసాన్‌సెజ్ అభివృద్ధికి ఒక్క రూపాయి గాని, కనీసం పారిశ్రామికవేత్తలతో మాట్లాడిన పరిస్థితి లేదు. కొడవలూరు వద్ద ఏర్పాటు చేసిన గమేశా పరిశ్రమ ఇటీవల మూత పడింది. ఇక్కడ పనిచేసే కార్మికులు వీధినపడ్డారు. ఏం జరిగింది. ఎందుకు పరిశ్రమ మూత పడిందనే విషయంపై ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. జిల్లాకే తలమానిక అయిన కృష్ణపట్నం పోర్టు భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. 2006 నుంచి నవయుగ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిన పోర్టును ఇటీవల అదానీకి కట్టబెట్టారు. అప్పటి నుంచి ఒక్క రూపాయి ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేయకపోగ, ఉన్న వాటిని ఊడగొట్టే పరిస్థితుల్లో ఉన్నారు. కంటైనర్ టెర్మినల్ వివాదం సాగుతోంది. ఇక్కడ నుంచి తమిళనాడుకు తరలించే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇప్పటికే తరలివెళ్లాయి. వంద లాది మంది కార్మికులు వీధినపడ్డారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు. కొత్త పరిశ్రమలు రాకపోగ, ఉన్నవాటిని మూసేస్తున్నారు. ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు మినహా ఒక్క అభివృద్ధి జరగలేదనే విమర్శలను సిఎం మూటగట్టుకున్నారు. థర్మల్ ప్రాజెక్టుల పరిస్థితి గణనీయంగా మారాయి. అనేక రకాల కారణంతో మూతపడుతున్నాయి. వరికి ప్రధాన కేంద్రమైన నెల్లూరులో ఇటీవల కాలంలో మద్దతు ధర లభించడం లేదు. రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తుంది. దీనిపైనా గతంలో సిఎం హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదు. నేడు మళ్లీ ఎన్నికలు రావడంతో ప్రజలకు హామీలు ఇవ్వడానికి వస్తున్నారు. ఏం చెబుతారు, గతంలో ఇచ్చిన హామీలకు ఏం సమాధానం చెబుతారనే చూస్తున్నారు.

జిల్లాలో నేడు, రేపు సిఎం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు, రేపు జిల్లాలో ఉంటున్నారు. గురువారం రాత్రి బస్సు యాత్ర నగరంలోని చింతారెడ్డిపాళెంకు చేరుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్‌లో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు విశ్రాంతి తీసుకుంటారని సమాచారం. కుటుంబ సభ్యులతోపాటు, నాలుగు రోజులు సాగిన యాత్ర గురించి సమీక్ష జరుపుతారని తెలుస్తోంది. శనివారం ఉదయం జిల్లా నేతలను కలుసుకున్న తరువాత రోడ్‌షోగా బయల్దేరి కావలిలో జరిగే సిద్ధం సభకు హాజరు కానున్నారు. సిఎం జగన్ సభను విజయవంతం చేయడానికి ఆపార్టీ నేతలు, కార్యకర్తలు పనిచేస్తున్నారు.

పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, 14వేల945పోలింగ్ సిబ్బందిని కేటాయిం చామని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో ఎన్నికల పోలింగ్ అధికారులను కేటాయించడానికి మొదటి విడత ర్యాండమై జెషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడాని కి2వేల 470 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ నిర్వహించడానికి 14 వేల 945 మంది సిబ్బందిని కేటాయించగా వీరిలో 2వేల900 మంది పోలింగ్ అధికారులు, 2వేల914 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 9వేల131 మంది ఇతర పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయిం చామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్. రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు జిల్లా ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సురేష్ ఉన్నారు.

పిహెచ్‌సిలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎడిఎంహెచ్‌ఒ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి అధికారి డాక్టరు ఎస్‌కె ఖాదర్‌వల్లి సందర్శించారు. గురువారం ఆయన ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైద్యశాలకు ఎక్కువ సంఖ్యలో రోగులు వచ్చే విధంగా సేవలందించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్‌కు సూచించారు. ఫీల్డ్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్షలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో పాటు, టిబి చికిత్స విధానం గురించి చర్చించడంతోపాటు, వ్యాధిగ్రస్తులైన ఇళ్లను సందర్శిం చారు. అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ సంబంధించి డయాబెటిస్ పేషెంట్లు, 18 సంవత్సరాలు నిండిన వారు,60 సంవత్సరాలు పైబడిన వారు,బిపి, షుగర్ ఉన్న వాళ్ల టి.బి రికవరీ అయిన పేషెంట్లు వారి కుటుంబీకులు, బాడీ మాస్ 18 కేజీల కన్నా తక్కువ ఉన్నవారు, పొగ తాగే వారు విధిగా వ్యాక్సినేషన్ చేయించుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో డిపిఎంఒ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్ రావు, డిపిసి జి. విజయ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ రమా, టీబీ యూనిట్ సూపర్వైజర్ జావిద్ ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ హైమావతి, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, హెల్త్ సెక్రటరీలు పిహెచ్‌సి సిబ్బంది ఉన్నారు.

బార్ అసోసియేషన్ సభ్యులను సన్మానిస్తున్న ఇంటూరి రాజేష్

బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కందుకూరు బార్ అసోసియేషన్ నూతన సభ్యులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. తొలుత ఇటీవల నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన చెనికల రమేష్‌ని, ఉపాధ్యక్షులు ఉండవల్లి వెంకట సుబ్బారావుని, ప్రధాన కార్యదర్శి పండిట్ సంపత్ కుమార్ ని, జాయింట్ కార్యదర్శి సి హెచ్ నాగేంద్ర శర్మని, కోశాధికారి వాశిరాజు వెంకట సుబ్బారామయ్యని ,లైబ్రేరియన్ రవీంద్ర చౌదరిని, జూనియర్ ఎక్జిక్యూటివ్ షేక్ యాసిన్‌లను కలిసి అభినందించి శాలువాతో సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో కందుకూరు నియోజ కవర్గం నుంచి పోటీ చేయనున్న తనకు మద్దతు కావాలని , విద్యావంతులైన తమ ఆశీస్సులు అందించాలని ఇంటూరి రాజేష్ కోరారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - ఉలవపాడు

మండలంలోని చాకిచర్ల ,పెద్ద పట్లపాలెం, రామాయపట్నం గ్రామంలో ఉలవపాడు పోలీసులు ఎస్ఐ బాజీ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికలు సందర్భంగా గ్రామాల్లో ఎలాంటివి జరగకుండా ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని పెద్ద ఓగూరు గ్రామానికి చెందిన చల్లా మాధవరావు, కృష్ణకుమారి కుమారుడు అఖిల్, రుచిత వివాహం కందుకూరు పట్టణంలోని అలా వారి కల్యాణంలో జరిగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు, ప్రకాశం జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..

బృందావనంలో ఇంటింటి ప్రచారం

ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని 5వ వార్డు పరిధిలోని బృందావనంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. విద్యావంతులు, సామాజిక చైతన్యం కలిగిన యువత ఎక్కువగా ఉండే ఆ ప్రాంతంలో నాగేశ్వరరావుకి మద్దతు లభించింది. తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి. బృందావనంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగా మేలు జరిగేలా చూస్తానని తెలిపారు. అన్ని విషయాలలో అండగా నిలుస్తానని తెలిపారు.ఎన్నికల్లో తనతోపాటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదరించాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్, గేరా నరేష్, పాలేటి కోటేశ్వరరావు, జంగాల రాఘవ, శీలం ప్రదీప్, శీలం ప్రకాష్, గణేష్ సిద్దు, దార్ల క్రాంతి రాజీవ్, గేరా పవన్, జంగాల సుమిత్, నూకతోటి పవన్, దాసరి అరవింద్, పొనుగోటి పవన్, శీలం రాంబాబు ఉన్నాడు.

కరపత్రాలు పంపిణీ

పట్టణంలోని 30వ వార్డు నాంచారమ్మ కాలనీ, కోర్టు బ్యాక్ సైడ్ ప్రాంతాల్లో కందుకూరు నియోజక వర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని, నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆదరించాలని కరపత్రాలు పంపిణీ చేవారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకష్ణ పసుపులేటి రమణయ్య , భోగిశెట్టి మోహన్ రావు, నీలిశెట్టి శివరామకష్ణ, కంభంశెట్టి రవీంద్ర, భోగిశెట్టి శ్రీహరి, పసుపులేటి సునీల్, భోగి శెట్టి అజయ్, నీలిశెట్టి సుబ్రహ్మణ్యం, పసుపులేటి. నరేష్, నీలిశెట్టి సుబ్రహ్మణ్యం, పాశం సురేష్, భోగిశెట్టి రమణయ్య, సాయి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి సతీమణి సౌజన్య

ఆర్‌టిసి బస్సును ఢీకొట్టిన టిప్పర్

బస్సు డ్రైవర్ మృతి

ప్రజాశక్తి -నెల్లూరు : కొడవలూరు మండలం, బొడ్డువారిపాళెం జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. కావలి డిపోకు చెందిన నాన్ స్టాప్ బస్సు నెల్లూరు నుంచి కావలి వెళుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో ఆర్‌టిసి డ్రైవర్ వి. భాస్కర్ (52) తీవ్రంగా గాయపడ్డాడు. మరో ప్రయాణికుడికి స్వల్పంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌ను వైద్య చికిత్స నిమిత్తం హైవే మొబైల్ వెహికల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించింది. మార్గమధ్యమంలో పరిస్థితి విషమించడంతో డ్రైవర్ మృతిచెందారు. ఆర్‌టిసి బస్సును వెనుక వైపు నుంచి అతివేగంగా టిప్పర్ ఢీకొట్టింది. దీంతో బస్సు నుజ్జునుజ్జు అయింది.

ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు

ఓటరు జాబితాను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక 15 డివిజన్ పరిధిలో ఆ ప్రాంత సిపిఎం శాఖా సభ్యులు ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. గురువారం బాలాజీ నగర్ 15వ డివిజన్లో 222,234,223 నెంబర్ పోలింగ్ కేంద్రాల కన్వీనర్లు డివిజన్ ఇంచార్జి సూర్యనారాయణ, అల్లం పాటి శ్రీనివాసులు రెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వరరావు, రాంబాబు, సుబ్బక్క, రెహమక్క, కుమారక్క, నాగలక్ష్మి, నందిని తదితరులు శివ సాయి హొటల్, ఆంధ్రాబ్యాంక్ స్ట్రీట్,మసీదు ఏరియాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించారు. నగర నియోజకవర్గానికి సిపిఎం పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నారని, ఆ అభ్యర్థిని కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

రంగస్థల కళాకారుడు కోటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

రాష్ట్ర స్థాయి రంగస్థలం గాయకుడు ,నటుడు అభినవ హరిచంద్రుడిగా గుర్తింపు పొందిన కె.వి కోటేశ్వరరావు అలియాస్ మోపాడు కోటేశ్వరరావు (73) ఈనెల 3వ తేదీన అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మరణంపై కళాభిమానులు విచారం వ్యక్తం చేశారు. కందుకూరు మండలంలోని పలుకూరు గ్రామంలో కల్లగుంట వేమయ్య పేరమ్మ దంపతులకు జన్మించిన ఆయన 45 ఏళ్ల కిందట నాటకరంగ ప్రవేశంచేశారు.నాటక రంగంలో వేల ప్రదర్శనలు చేసి తన అభినయంతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. సత్య హరిచంద్ర శ్రీకష్ణ రాయబారం, గయోపాఖ్యానం తదితర నాటకాలలో పాల్గొని ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ప్రజలు, ప్రభుత్వాల మన్ననలను కూడా పొందగలిగారు. సినీ నటుడు అల్లు రామలింగయ్య, మురళీమోహన్ తదితరులచే సత్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టీవీ నాటక రంగా అభివద్ధి సంస్థచే తెలుగు నాటక రంగానికి అత్యంత సేవలు అందించినందుకు గానూ ఆయనకు కందుకూరి విశిష్ట పురస్కారం అవార్డును ప్రకటించారు. ఈ మేరకు ఆ సంస్థ చైర్మన్ ముఖేష్ కుమార్ మీనా 2017 నరసరావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కళాకారులకు పింఛను మంజూరు చేశారు. సింహ తలాట అవార్డును అందజేశారు. గానానికి మారు పేరు అయిన కె.వి కోటేశ్వరరావును కందుకూరుకు చెందిన సాహిత్య జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ 2022లో ఘనంగా సత్కరించింది. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు కుమార్తె ఉన్నారు.

కోటేశ్వరరావు (ఫైల్)

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి నారాయణ

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : రాష్ట్రంలో అరాచకపాలన సాగిందని, జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ సత్యనారాయణపురం 3,5వ డివిజన్ లో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమానికి నారాయణ, ఆయన కుమార్తె సింధూర పొంగూరులు హాజరయ్యారు. శోభన్, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, శివయాదవ్, కేవీఆర్ యాదవ్, ఎస్‌వీఆర్ యాదవ్, సత్యం, శీనయ్య వారి మిత్ర బృందం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తొలలుత మున్సిపల్ మాజీ ఛైర్మపర్సన్ తాళ్లపాక అనురాధ, నగరాధ్యక్షుడు మామిడాల మధుతోపాటు టిడిపి నేతలు ఆయనకు స్వాగతం పలికారు అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లడారు. రానున్న ఎన్నికల్లో తనను ఎంఎల్‌ఏగా, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదరించాలన్నారు.

పింఛన్లు పంపిణీ

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం

వాలంటీర్ల చేత పింఛన్ల పంపిణీ నిలిపి వేయాలని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా జరగాల్సిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేసింది .ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి పింఛన్లు అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిం చడంతో సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి గత రెండు రోజుల నుంచి గ్రామ సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయ సిబ్బంది పింఛన్లను పంపిణీ చేస్తున్నారు.సచివాలయానికి రాలేని వారికి నేరుగా వారి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న వికలాంగుడికి లింగసముద్రం-2 డిజిటల్ అసిస్టెంట్ కొండలరావు నేరుగాతం దగ్గరికి వెళ్లి పెన్షన్ అందించడం జరిగింది. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు ఉదయం సాయంత్రం గ్రామాల్లో తిరుగుతూ పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని మొదటి సచివాలయంలో బుధ,గురువారాలలో పింఛన్ల పంపిణీ జరిగింది. బుధవారం 100 మందికి పైగా పింఛను పంపిణీ చేశారు.గురువారం మిగిలిన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంపిణీ చేస్తామని చెబుతున్నారు. .సచివాలయం సిబ్బంది లబ్ధిదారులను 10 గంటల తర్వాత రమ్మని వాళ్ల రాగానే వాళ్ళ తో బయోమెట్రిక్ వేయించుకొని వెంటనే లబ్ధిదారుల కు నగదును అందించారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డి

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం

ప్రజాశక్తి-ఉదయగిరి

కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే రాష్ట్రానికి 10 సంవత్సరాల ప్రత్యేక హోదా వస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఓ లాడ్జిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ నుంచి రాజీవ్ గాంధీ వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. జరగనున్న ఎన్నికల్లో భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూస్తామన్నారు. అదే విధంగా ఉదయగిరి కోట పై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. రాష్ట్రంలో కూడా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కీర్తిశేషులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని కాంగ్రెస్ పార్టీ తరపున ఈ నియోజకవర్గంలో అనేకమంది ఎమ్మెల్యేల గెలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ.8,350 నగదును వారి ఖాతాల్లో జమ అవుతాయని వికలాంగులకు 6,000 వితంతువులకు వృద్ధులకు రూ.4000 పెన్షన్ అందిస్తామన్నారు. 2 లక్షలు రైతు రుణమాఫీ ఐదు లక్షలతో ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని ఎన్డీఏ ప్రభుత్వం ను ఇంటికి పంపించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో గెలిచేందుకు మహిళలు యువకులు ముందుకొచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జలదంకి మండల అధ్యక్షులు నరేంద్ర చౌదరి, విజయకుమార్, బాబురావు, కాలేషా, గురవయ్య పాల్గొన్నారు.

సిఎం జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో చేరిన మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్‌రెడ్డి

వైసిపిలో మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్‌రెడ్డి చేరిక

ప్రజాశక్తి-కావలి.

మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గురువారం తన 700 మంది అనుచరులతో కలిసి శ్రీకాళహస్తి వద్ద "మేమంతా సిద్ధం "పర్యటనలో ఉన్న సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు.సిఎం మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డికు వైసీపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.ఈసందర్బంగా జగన్ మాట్లాడుతూ కావలిలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు వైసిపి పార్లమెంట్, అభ్యర్థివిజయసాయి రెడ్డి, కావలి వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాకర్ల

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిన్ననాంగంపల్లి, పబ్బులేటిపల్లి, గుండుపల్లి ,మారం రెడ్డి పల్లి, సీతారామపురం పంచాయతీలలో నందు పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఆయన ఇప్పటికే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లా మొత్తం సొంత నిధులు వెచ్చించి ఉదయగిరి నియోజకవర్గంలో 150 సుజల ధార వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారన్నారు.కార్యక్రమంలో కప్ప ప్రభాకర్ రాజు, భోగినేని కాశీరావు, ఆలూరు రవీంద్ర, చింతల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో ఎక్స్‌టసి-2కె 24

ప్రజాశక్తి-కావలి

స్థానిక డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఎక్స్ టసి -2కె 24 ఘనంగా నిర్వ హించారు. టీం స్పిరిట్, లీడర్ షిప్ క్వాలిటీస్ విద్యార్థుల్లో పెంపొందించే కార్యక్రమం యూత్ ఫెస్ట్ అని, డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు పేర్కొన్నారు. డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాల లో జరిగిన ఎక్స్ టసి యూత్ ఫెస్ట్ 2 కె 24లో బాగంగా పేపర్ ప్రజెంటేషన్, క్విజ్ ప్రోగ్రాంతో పాటు విద్యార్థులు కళాశాల ఆవరణలో అనేక స్టాల్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్ స్టాల్స్, జూక్ బాక్స్ లాంటి వాటిని ఏర్పాటు చేసుకొని ఐక్యత భావాన్ని చాటుకొని స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ సందర్భంగా దామిశెట్టి. సుదీర్ నాయుడు మాట్లాడుతూపేపర్ ప్రజెంటేషన్ కార్యక్రమం విద్యార్థుల్లో సజనాత్మక శక్తిని వెలికి తీస్తుందన్నారు. నూతన ఆవిష్కర ణకు నాంది పలుకుతు ందన్నారు. క్విజ్ ప్రోగ్రాం విద్యార్థులు విజ్ఞాన పరిధిని పెంచుతుందని తెలియ జేశారు.కార్యక్రమానికి వివిధ కళాశాల నుంచి 300 మంది విద్యార్థులు విచ్చేసి, తమ ప్రతిభ పాటవాలని చాటి, పేపర్ ప్రజెంటేషన్ లో ప్రథమ బహుమతిని సాధించారు. ఆయా విభాగంలో బహుమతులు సాధించిన విద్యార్థులకు కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుదీర్ నాయుడు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎ.ఓ.జి.రమేష్ బాబు, కె.వేణు గోపాల్, పి. శ్యాం సుందర్, సి.ఎస్.సి విభాగ అధిపతి కె.సునీత, కిషోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రాంతి పాఠశాలలో వార్షికోత్సవాలు

ప్రజాశక్తి-కావలి.

వెంగళ రావు నగర్ లోని క్రాంతి ఈ టెక్నో పాఠశాలలో వార్షికోత్సవాలు హోరెత్తించాయి. గురువారం చిన్నారి విద్యార్థులు ఆట,పాటల ఉత్సాహాన్ని చూపారు. పాఠశాల కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ కిరణ్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యలో ముందుండి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసి చిన్నారి విద్యార్థులు డాన్సులతో హోరెత్తించారు.

అడవికి నిప్పు పెట్టడం చట్ట రీత్యా నేరం

ప్రజాశక్తి-సీతారామపురం

అడవికి నిప్పు పెట్టడం ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 ప్రకారం నేరమని డిఆర్‌ఒ కె.వి.ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి మండలంలోని పంట్రంగి దేవమ్మ చెరువు గ్రామాలలో పర్యటించి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో అడవిలో కొత్త గడ్డి పెరుగుట కోసం ఎండుగడ్డిని కాల్చడం అనేది మూర్ఖపు చర్య అని అన్నారు. ఎండు గడ్డిని కాల్చకపోయినా కొత్త గండి వస్తుందని తెలిపారు. గొర్రెలు, మేకలు, గేదెలు, ఆవుల కాపరులకు, చీపురుపుల్లలు కోసుకునే వారు అడవిలోకి అక్రమంగా ప్రవేశించడమే గాక కొత్త గడ్డి కోసం అడవికి నిప్పు పెడుతున్నారని సమాచారం వస్తుందని వారిపై నిఘా ఉంచామన్నారు. అడవి లోకి ప్రవేశించడం, వేటా డడం, అక్రమంగా అడవి చెట్లను నరకడం మళ్లీ గడ్డి పెరుగుటకు అడవికి నిప్పు పెట్టడం అనేవి చట్ట రీత్యా నేరమని తెలిపారు.అడవులకు నిప్పు పెట్టడం వలన వన్య ప్రాణులకు, చిన్న చిన్న మొక్కలు, అడవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వాతావరణ సమతుల్యత దెబ్బతిని సకాలంలో వర్షాలు పడక పోవడం ఆకస్మిక వరదలు సంభవించి ప్రాణ ఆస్తి నష్టం సంభవిస్తుం దన్నారు. అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించే వారు నిప్పు పెట్టుట నేరమని అట్లు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడవులలో మద్యం సేవించడం, ప్రయాణాలు చేసే వారు వాహనాలు నడుపుతూ సిగరెట్లు ధూమపానం చేసి నిప్పును పడేయడం వంటివి చేయొద్ద న్నారు. కార్యక్రమంలో బీట్ అధికారులు గౌతమ్, ఖాజా రసూల్

మాట్లాడుతున్న డిఆర్‌ఒ కె.వి.ప్రసాద్

ఆత్మకూరులో పరిశ్రమలు నెలకొల్పుతాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకురావడం తన బాధ్యతని టిడిపి, బిజెపి, జనసేన, కూటమి పార్లమెంట్ వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రవితేజ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఆత్మకూరు నియోజకవర్గానికి 3600 కోట్ల రూపాయలతో ఆనం రామనారాయణ రెడ్డి శాసనసభ్యులుగా మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి చేశారని ఇది వాస్తవమని అన్నారు. యువత ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని నన్ను ఆదరించాలని కోరారు. ఆత్మకూరు ప్రాంతానికి కేంద్రంతో మాట్లాడి పరిశ్రమలో తేవడం బాధ్యతగా వహిస్తానన్నారు. ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ 16 మాసాలు జైల్లో ఉన్న వారు మన కులం అని ఆదరిస్తే రేపటి మీ పరిస్థితి ఏమిటి అని ఆలోచించుకోవాలని పేర్కొన్నారు . సమాజంలో కులానికి మతానికి ఫోను కూడా సాధించే పరిస్థితి లేదన్నారు . మంచిని చూడండి , నిజాయతీని ఆదరించా లన్నారు. అవినీతిపరులు అడ్డగోలుగా దోచుకుంటున్నారని విమర్శిం చారు. విజయ సాయి రెడ్డికి నాలుగు సంవత్సరాలు రాజ్యసభ సభ్యత్వం ఉన్నప్పటికీ, నెల్లూరు జిల్లా ఎంపిగా అభ్యర్థిగా పోటీ చేయాలని , అధిష్టానం ఆదేశించడంతో ఆయన తప్పక పోటీ చేయడానికి నెల్లూరు వాసినంటూ వచ్చాడని అన్నారు. కీర్తిశేషులు మంత్రి గౌతమ్ రెడ్డి అట్టల ఫ్యాక్టరీని తీసుకు రావడం జరిగిందని ముఖ్యమంత్రి కి తెలియకుండా గౌతమ్ రెడ్డి తెచ్చాడని కక్షతో ఆ పరిశ్రమను బద్వేలుకు తరలిం చారని విమర్శించారు. ఆత్మకూరులో ఎలా ంటి అభివృద్ధి జరగలేదని విమర్శిం చారు.కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి

పలుచోట్ల టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని బి అగ్రహారానికి చెందిన వైసిపి నాయకులు ఎన్ఆర్ఐ అక్కలరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కల్లూరు రాజశేఖర్ రెడ్డితో పాటు 30కుటుంబాలు వారు ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయన వారి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, ఆనం మురళీ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.

మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు బోగోలు (మం)నాగులవరం పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ గణేశం రమేష్ రెడ్డి, వారి అనుచరులు కంచర్ల మాధవి, చీమల ప్రవీణ్ వార్డు మెంబర్, గన్నవరపు వంశీ ఉప్పు మహేష్, గురువారం టిడిపిలో చేరారు. ముసునూరు ఎన్నికల ప్రచారంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థి కావ్య కష్ణారెడ్డి రమేష్ రెడ్డికి ఆయన అనుచరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.విష్ణువర్ధన్ రెడ్డి వైసీపీ లోకి వెళ్లాలన్న నిర్ణయాన్ని ఇప్పటికే అనేకమంది అనుచరులు వ్యతిరేకిస్తున్నారు.విష్ణువర్ధన్ రెడ్డి వర్గీయుల్లో మెజారిటీ వర్గం ప్రతాప్ కుమార్ రెడ్డితో కలవడానికి వ్యతిరేకిస్తున్నారు.దశాబ్దాల తరబడి విష్ణుతోనే పయనిస్తున్న అనుచర వర్గం..అవమానించి హేళన చేసిన వైకాపాతో కలిసేందుకు విముఖత వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-కావలి.

పసుపులేటి సుధాకర్ అనుచరులు, వైసీపీ నాయకులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టీడీపీ కార్యాలయంలో మహాజన సైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర, అద్దంకి ప్రభాకర్, అబ్దుల్ ఆన్సర్, లక్ష్మణ్ (మహాజన సైన్యం) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 40వ వార్డుకు చెందిన పసుపులేటి సుధాకర్ అనుచరులు టిడిపిలో చేరారు. వీరందరికి కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్యకృష్ణారెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ప్రజాశక్తి-జలదంకి..

ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం తల్లిదండ్రులు వెంకట సుబ్బానాయుడు, ప్రమీలమ్మ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గురువారం మండలంలోని కమ్మవారి పాలెం గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందుగా టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ తల్లిదండ్రులు కాకర్ల వెంకట సుబ్బానాయుడు ప్రమీలమ్మ, అత్తమామలు కడియాల వెంకటేశ్వర్లు పద్మావతి దంపతుల మండల టిడిపి నేతలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, మందపల్లి మాల్యాద్రి యాదవ్, కంచర్ల వినోద్ నాయుడు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:

వైసీపీ నాయకుల అసత్య ప్రచారాలు రాష్ట్రప్రజలు నమ్మేస్థితిలో లేరని టీడీపీ మండల అధ్యక్షులు వీరేంద్రచౌదరి ధ్వజమెత్తారు. గురువారం కొత్తూరులోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధుల పెన్షన్ విషయంలో తమ పార్టీపై తమ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకులు అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు.కార్యక్రమంలో పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు, సింధూర్ కృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రేరణ ఉత్సవం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయురాలు పట్టి రెడ్డి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రేరణ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సోమశిల గిరిజన గురుకుల విద్యార్థులు విజేతలుగా ఎంపిక చేశారు. అనంతరం విజేతలకు ఎంఇఒ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముసునూరుకు వసతులు కల్పిస్తా

ప్రజాశక్తి-కావలి

ముసునూరు ప్రాంతం సమస్యల సాగరంలోనే కొట్టుమిట్టాడుతోందని తెదేపా అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి విమర్శిం చారు. గురువారం ముసునూరు 14వ వార్డులో జనసేన నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్ అళహరిసుధాకర్ ,అలాశ్రీనాధ్, భాజపానేతలతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛందంగా తరలొచ్చిన ప్రజలు పూల వర్షం నడుమ బాణాసంచాలు, సంగీత వాయిద్యాలతో కావ్యను స్వాగతించారు. సమస్యలపై స్థానికులను అడిగారు. వారు చెప్పినవి అలకించారు. ఆయన వెంట నేతలు మందా బాలకోటయ్య, బిట్రగుంట.వెంకట్రావు, కిషోర్, మంద.ప్రభాకర్, మామిడాల .సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కావ్యకృష్ణారెడ్డి

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

మండలంలోని చలంచర్ల పంచాయతీ ఎస్‌సి కాలనీకి చెందిన సుమారు 30 కుటుంబాల టిడిపి మద్దతుదారులు వైసిపిలో చేరారు. గురువారం స్వచ్ఛందంగా పట్టణంలోని శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసానికి తరలిరాగా ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మమ్మ వారిని సాదరంగా ఆహ్వానించి సాదకబాధకాల గురించి ఆరాతీశారు.అనంతరం మాలమహానాడు అధ్య క్షుడు దాసరి శివాజీఆధ్వర్యంలో వీరంతా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చారు.

దుస్తులు అందజేస్తున్న దృశ్యం

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోశ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ప్రవాసభారతీయులైన మింది శ్రీనివాస్ రమాదేవిల కుమార్తె జ్యోతి ర్మయి పుట్టినరోజు సందర్బంగా సింగిల్ పేరెంట్ ఉన్న పిల్లలకు నూతన వస్త్రాలు, శ్రీనివాస్ సౌజన్యంతో ముందుకు సాగుతున్న శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ డిస్ట్రిబ్యూషన్ నిర్వహించారు.తల్లి లేక తండ్రి లేని బాలికలను 20 మందిని ఎంపిక చేసి వారికి నూతన వస్త్రాలు ప్రముఖ వైద్యులు మాధవరెడ్డి,.జి.సి విశ్రాంత చీఫ్ ఇంజినీర్ క్రిష్ణారెడ్డిలు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న దామా అంకయ్య

పింఛన్లు ఇంటింటికి పంపిణీచేయాలి

ప్రజాశక్తి-కావలి

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇంటింటికి పింఛను పంపిణీ చేయాలని, అలా కాకుండా వలంటీర్లను తొలగించారనే నెపం తెలుగుదేశం,ప్రతిపక్ష పార్టీలపై వేయటం సబబు కాదని జిల్లా సిపిఐ కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. గురువారం స్థానిక "జర్నలిస్టుక్లబ్ లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పింఛన్లను రాజ్యాంగబద్ధంగా వలంటరీలు కాదని, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని ఎలక్షన్ కమిషనర్ తెలియ జేసినప్పటికీ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. హైకోర్టులో కూడా ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరచాలని తెలిపినప్పటికీ పింఛన్ దారులందరికి అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్షాలపై నెట్టేసి, ప్రభుత్వం లబ్ధిపొందాలనుకోవడం దుర్మార్గచర్య అన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డమ్ము దుర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతదేవరాయపల్లి, పడమటి కంభం పాడు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను గురువారం ఎంఇఒ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దేవరాయపల్లి పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్, గణితం పై విద్యార్థుల సామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. పడమటి కంభం పాడు ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డానియేల్, తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి.

తుపాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గురువారం నిరుపేద వృద్ధులకు చీరలు ఇవ్వడంతో పాటు భోజనం అందజేశారు. కార్యక్రమంలో కె.సోమరాజు కుటుంబ సభ్యులు ఎన్‌సి లలిత, స్టెల్లా, విశ్రాంత ఉపాధ్యాయురాలు సంపూర్ణమ్మ, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాదరావు పాల్గొన్నారు.

పలువురు పిఎస్‌ఆర్‌లో చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని 19వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాప కోటేశ్వం రావు ఆధ్వర్యంలో స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాం తంలో తన పార్టీ కార్యాల యాన్ని ప్రారం భించారు. కార్యక్రమంలో 19వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోనీ ఇందుకూరుపేటలో వైసిపి నాయకులు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గునపాటి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు నల్లపురెడ్డి రజిత్ కుమార్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వైసిపి సంక్షేమ పథకాల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి అందించారు. అనంతరం గూనపాటి సురేష్ రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో రాష్ట్ర పశువణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్, భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, గురజాల జ్ఞాన స్వరూప్, భాను నాయుడు, ప్రసాద్ రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 7వ వార్డుకు సంబందించిన వాలంటీర్స్ అందరు సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కావలి నియోజకవర్గం శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మద్దతుగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలు అన్ని కూడా కావలి పురపాలక సంఘ కమిషనరు జి. శ్రావణ్ కుమార్,కి అందజేశారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుం దన్నారు.గురువారం నందవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో సందీప్ రెడ్డి, సుబ్బిరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, వెంకటరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సంగం

స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ రమాదేవి మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన అర్జీదారులకు మంచినీరు అందించారు. వేసవిలో అర్జీదారులు ,ప్రజలు జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఒలు పాల్గొన్నారు.

పాఠశాలలో వాటర్ బెల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఇకనుంచి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వాటర్ బెల్స్‌ను ప్రారంభించడం జరుగుతుందని ఎంఇఒ సాహుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విద్యార్థుల్లో డిహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు రోజులో మూడుసార్లు వాటర్ బెల్స్ మోగించాలని ఆదేశాల అందిం చినట్లు తెలిపారు. ఉదయం 8.45కు,10.55కు11.55 కు గంట కొట్టాలని తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగలకుండా విద్యార్థులకు ఉపాధ్యాయులు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన కర్నాటి రమణారెడ్డి కుమార్తె సుప్రియ, మోహన్ రెడ్డి వివాహం నెల్లూరులోని పివిఆర్ కన్వర్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, ఊరి బిండి ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.

ఎండలపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర విపత్తుల్లో జాగ్రత్త తీసుకోవాలని మండల తహశీల్దార్ నరసింహారావు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం నాలుగు గంటల వరకు ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని తెలిపారు. అత్యవసరమైతే చేతిలో గొడుగు, మంచినీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకుని వెళ్లాలని తెలిపారు.

పింఛన్ అందజేస్తున్న అధికారి

ఇంటింటికి పెన్షన్ అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పురపాలక సంఘ పరిధిలో సచివాలయంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కావలి మున్సిపల్ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ కొన్ని సచివాల యాలను తనిఖీ చేశారు. పింఛన్ దారులకు సచివాలయాల్లో సరైన ఏర్పాట్లుచేసి ఉన్నారా?, అదే విధంగా కొన్ని సచివాలయాల వద్దకు రాలేనటు వంటి వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో కమిషనరు, టౌన్ ప్లానింగ్ అధికారి, సచివాలయ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 483 / 2023
Sayad Sameer - Claimant
Vs
1. Avala Surekha
2. Cholamandalam Gen. Insurance Co. Ltd., Rep. by its Branch Manager, Nellore.
3. Putheti Mani @ Subbaiah
- Respondents
Notice
To,
R1. Avala Surekha, W/o Bujjaiah, owner of the **TATA Ace bearing Reg.No.AP-26-TV-1652,** residing at CVR Adala Nagar, Muthukuru Village and Mandal, Nellore District.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-04-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి ఉలవపాడు

మండల కేంద్ర ఉలవపాడు గ్రామ సచివాలయం 2 తహశీల్దార్ ఎ.వి.పి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్ పి. డబ్ల్యు .డి ఓటర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు అవగాహనలో వృద్ధులు, దివ్యాంగు లకు ఓటు నమోదు నుంచి ఓటు వేసే వరకు భారత ఎన్నికల సంఘం కల్పిస్తున్న సదుపాయాలను ఆయన తెలిపారు 85 ఏళ్ల పైబడిన . ఓటర్లకు ఇంటి నుండే ఓటు వసే సౌకర్యంపై అవగాహన కల్పించారు. సచివాలయం కార్యదర్శులు, విఆర్ఒలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సిద్ధం సభల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాలో చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా చేపట్టనున్న ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులతో సమీక్షించారు. ఈ మేరకు ఎంపి ఆదాల కార్యాలయంలో 18 గ్రామాల వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని 26 డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జులు, పార్టీ ముఖ్య నాయకులు, వైసిపి అనుబంధ సంఘాల నాయకులు,సిఎం ప్రోగ్రామ్ జయప్రదంపై సమీక్షించారు. డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు వైవీ రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా కళ్యాణం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుంభాభిషేక మహోత్సవ పూజలు నాలుగు రోజులుగా జరుగుతున్న విషయం తెలిసిందే. జెడ్‌పి మాజీ చైర్మన్, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పూజల్లో భాగంగా గురువారం ఆలయ శిఖరం. ధ్వజస్తంభం, మూలవిరాట్టులకు విశేష కలిశ జలాలతో కుంభాభిషేకం తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకులు నిర్వహించారు. పూజలలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి అర్చకులు ఘన స్వాగతం పలికారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్ : ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) మండల జనరల్ బాడీ సమావేశం మనీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మతతత్వ పార్టీని, రాష్ట్రంలో నిరంకుశ పాలను కొనసాగిస్తున్న వైసీపీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రతిపక్ష పార్టీలను బెదిరిస్తూ సిబిఐ, ఈడీలను ప్రయోగిస్తూ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ఎదిరించినటువంటి ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు .కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే. పెంచల నరసయ్య, మండల కార్యదర్శి బి. మనోహర్, వెంకటేశ్వర్లు, రంగయ్య, యానాదిరెడ్డి, పాండు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి మాజీ కార్పొరేటర్ రాజీనామా

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ , వైసిపి 26వ డివిజన్ ఇన్‌ఛార్జి మల్లెబోయిన వెంకటేశ్వర్ల యాదవ్ వైసిపికి రాజీనామా చేసి టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం ఉదయం టిడిపిలో చేరనున్నారు. ఈ విషయాన్ని ఆయన గురువారం మీడియా సాక్షిగా వెల్లడించారు. నెల్లూరు రూరల్ పార్లమెంట్ సభ్యునిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని రూరల్ శాసన సభ్యులుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు.

మౌలాలికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - వెంకటాచలం

డాక్టరేట్ ప్రదానం చేస్తున్న విసి సుందరవల్లి

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో డిపార్టెమెంట్ ఆఫ్ సోషల్ వర్క్‌లో పరిశోధన విద్యార్థి అయిన సల్లా మౌలాలికి డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టర్ ఆర్.మధుమతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ఇంటర్ వెన్షన్స్ టువర్డ్స్ ప్రాజెక్ట్ అఫ్ఫెక్టెడ్ పీపుల్ – ఏ స్టడీ ఇన్ నెల్లూరు డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి ఎం సుందరవల్లి గారి చేతులమీదుగా డాక్టర్ ప్రదానం చేశారు. ఆయన చేసిన పరిశోధన పలు జాతీయ, అంతర్జాతీయ పబ్లికేషన్లలో ప్రచురితమైంది. నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం పోర్టు, సెంబ్కోర్ప్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ ప్రజలక విద్య, వైద్యం, స్కిల్ డెవలపమెంటు, వాతావరణం ఇన్ఫ్రా స్ట్రక్చర్, సి ఎస్ ఆర్ ఫండ్, మెదలగు అంశాలపై పరిశోధన చేసి కంపెనీ ప్రతినిధులకు గవర్నమెంట్ ప్రతినిధలకు ఈ అంశాల పై పలు సూచనలు, సలహాలు చేసి గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందేవిధంగా సూచించారు. మౌలాలిని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్యా పి రామచంద్ర రెడ్డి, ఆర్.యన్.డి డీన్ ఆచార్య సుజా ఎస్ నాయర్ సోషల్ వర్క్ విభాగ డాక్టర్ ఆర్ మధుమతి, డాక్టర్ కె సునీత, సహాయక పరిక్షల నియంత్రణ అధికారి కే.వి.ఎల్ శ్రీ కన్య రావు మరియు పరిశోధన విద్యార్థులు అభినందించారు.

కాకుటూరు సర్పంచ్ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -వెంకటాచలం

మండలంలోని కాకుటూరు పంచాయతీ సర్పంచ్ డబ్బుగుంట వెంకమ్మ గురువారం నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వైసిపి సర్పంచ్ డబ్బుగుంట వెంకమ్మ, వార్డు సభ్యులు దోడ్డక జ్యోతి, బండి నారాయణమ్మ, వైసిపి కీలక నాయకులు మట్టిపు కమలాకర్, పచ్చబట్ల హరి, పచ్చపట్ల బాలు, ఏడుకొండలు, సురేష్, రాజేష్, శ్రీకాంత్ శ్రీనివాసులు, కిషోర్, గోపాల్, అశోక్, ప్రసాద్ లతో సహా 30 కుటుంబాలు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, సీనియర్ నాయకులు డబ్బుగుంట సురేంద్ర, బండి శీనయ్య, మల్లి కష్ణయ్య, డబ్బుగుంట మల్లికార్జున్, ఆత్మకూరు వెంకటసుబ్బయ్య, ఆత్మకూరు ఆదిశేషయ్య ఉన్నారు.

39,40 డివిజన్లలో ఎన్నికల ప్రచారం

నెల్లూరు సిటీ :గత టిడిపి ప్రభుత్వంలో నెల్లూరు నగరంలో భారీ ఎత్తున శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టామని టిడిపి కూటమి నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన 40,39 డివిజన్లలోని మూలాపేట తదిరత ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేప ట్టారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మూలాపేట దేవాలయం, తదితర ప్రాంతాల్లో పర్యటించినప్పుడు.. దేవాలయాల అభివద్ధికి మనం చేసిన పనులు శాశ్వతంగా నిలిచిపోయాయని, ఇప్పటికీ ప్రజలకు గుర్తు న్నాయన్నారు.. 2024లో అత్యధిక స్థానాల్లో టిడిపి విజయ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంఎల్ఎగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డిని ఆదరించాలని కోరారు.

10వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం

పింఛన్లను ఆపేసింది తెలుగుదేశం ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాదని.. .సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వమేనని...నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆమె నెల్లూరు నగరం నియోజకవర్గంలోని 10వ డివిజన్ పిండి మిల్ సెంటర్, ఉస్మాన్ సాహెబ్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గురువారం నిర్వహించారు. అనంతరం షరణి విలేకరులతో మాట్లాడారు. ప్రజలు డ్రెయినేజీ సమస్యతో అల్లాడిపోతున్నాం ొన్నార న్నారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో మాజీ మంత్రి నారాయణ నగరంలో ఎండ్ టూ ఎండ్ రోడ్లు వేసి అందంగా తీర్చి దిద్దారన్నారు.

పాఠశాలలో ఇఫ్తార్ విందు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం ఇఫ్తార్ విందు జరిగింది. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రధా నోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అహ్మద్ బాషా మాట్లాడారు. ముస్లింలు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది రంజాన్ పండుగ అని అహ్మద్ బాషా తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఐక్యతను చాటుతూ ప్రదర్శించిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్ నాటికలు, రంజాన్ నత్యాలు అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఇఫ్తార్ విందు కార్యక్రమానికి తన వంతుగా సహకరించిన ప్రకాశం జిల్లా గిద్దలూరు కొటాక్ మహేంద్ర బ్యాంక్ , బేస్తవారిపేట బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ మున్నాఫ్ కు పాఠశాల సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎం. మురళి, కె. వసంత లక్ష్మి, కె . హెప్సీ విద్యుల్లత, బి కష్ణవేణి స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేస్తున్న విసి సుందవల్లి

విఎస్‌యు ఆర్ట్స్ డీన్‌గా సునీత

ప్రజాశక్తి - వెంకటాచలం

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాలలోని సోషల్ వర్క్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె.సునీత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీ.ఎం సుందరవల్లి గారి అనుమతితో ఆర్ట్స్ డీన్‌గా నియమిస్తూ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ పి. రామచంద్రారెడ్డి గారు ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై యూనివర్సిటీ ఆర్ట్స్ డీన్‌గా డాక్టర్ కె సునీత విధులు నిర్వహి స్తారని ఆ ప్రకటనలో తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించనున్న సునీత, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

రూ. 5 లక్షల నగదు పట్టివేత

ప్రజాశక్తి-ఉలవపాడు

ఉలవపాడు మండలం మన్నేటికోట అడ్డరోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఉలవపాడు పోలీస్ చెక్ పోస్ట్ వద్ద గురువారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా కారులో రూ. 5 లక్షల నగదు పట్టుపడినట్లు ఉలవపాడు ఎస్. ఐ ఎ.భాజీ రెడ్డి తెలిపారు. పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయవాడ నుండి నెల్లూరు వెళుతున్న కారును తనిఖీ చేయగా గుంటూరు చెందిన షేక్ సైదా అనే వ్యక్తి వద్ద ఐదు లక్షలు నగదు ఉన్నట్టు పేర్కొన్నారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా డబ్బులను తరలిచ్చినట్లయితే డబ్బులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఎన్నికల స్పెషల్ స్క్వాడ్ కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.